విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 05, జనవరి 2024

కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర – డోన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మినారాయణ, ఆటోవర్కర్స్ యూనియన జిల్లా అధ్యక్షులు అన్వర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం రాస్తారోకో నిర్వహించారు. ఈరాస్తారోకోను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు మున్సిపాలిటీలల్లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీఇచ్చి, ముఖ్యమంత్రి అయిన తర్వాత వారు ఇచ్చిన వాగ్దానాన్ని మరిచారని, మడమతిప్పరని వారు ఎద్దేవా చేశారు.కరోనా సమయంలో కొంతమంది కార్మికులను దిన సరి కూలీలుగా తీసుకున్నారని వారిని రెగ్యులర్ కార్మికులతో సమానంగా పరిగణించి వారికి కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్మికులుగా పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు ఉద్యోగం కల్పించి ఆకుటుంబ భరోసా కోరం కొరకు 30 లక్షలు రూపాయలు చెల్లించాలని వారు డి మాండ్ చేశారు. ప్రభుత్వ హెల్త్ అలవెన్స్ కింద ప్రకటించిన మొత్తాన్ని ప్రతినెల వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదు. కార్మికులందరికీ పక్కా గృహాలు నిర్మించాలని కోరారు.కొన్నేళ్లుగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేకుండా ఉన్నారని ఏదైనా అనారోగ్యం చెందితే కార్మికులు దీనస్థితిలో వైద్యం కూడా చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని వారికి ఈఎస్ఐ సౌకర్యాన్ని తక్షణమే కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్ ,ఆటో వర్కర్స్ యూనియన్ డోన్ నియోజకవర్గం అధ్యక్షులు కల్లు వెంకటేష్ గౌడ్, ఆటో యూనియన్ నాయకులు నారాయణ, ప్రభాకర్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గౌస్, సంజీవులు, చంద్ర, రంగన్న, శిరీష్, లక్ష్మీ రెడ్డి, హరికృష్ణ, మాలతి, అజయ్, సురేష్, రవి, ఇంతియాజ్, హీర లాల్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరణ

విశాలాంధ్ర -బనగానపల్లె: స్థానిక సీపీఐ కార్యాలయంలో విశాలాంధ్ర దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను జిల్లా సీపీఐ కార్యదర్శి రంగ నాయుడు, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి సుంకయ్యలు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర పత్రిక మాత్రమేనని కొనియాడారు. కార్యక్రమంలో విశాలాంధ్ర విలేఖరి హరికృష్ణరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శివయ్య, సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, శివ నాగయ్య, హిమాంస, సుబ్బయ్య (రవి) ఏఐటీయూసీ కార్యదర్శి కుళాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ ప్రతాప్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -బనగానపల్లె: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభలు బనగానపల్లెలో ఈనెల 6న (శనివారం) జరుగనున్న దృశ్య పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, హిమాంస, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, శివనాగయ్య తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈమహాసభకు ముఖ్యఅతిథులుగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్రయ్య, చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడులు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యారన్నారు. రైతుల సమస్యలు ఈ మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. రైతులు పెద్దసంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శివయ్య, శివ నాగయ్య, సుబ్బయ్య (రవి), ఏఐటీయూసీ కార్యదర్శి కుళాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ ప్రతాప్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం అందజేసిన బీసీ జనార్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర -బనగానపల్లె: నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలోని పాతబస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీహజరత్ సయ్యద్‌సిద్దికి జలాల్ రహమతుల్లా అలేహి శ్రీహజరత్ సయ్యద్ బరి యుద్దీన్‌షాఖాద్రి రహమతుల్లా అలేహి శ్రీహజరత్ సయ్యద్‌మీర్ ఆశం ఆలీ, ఉరుఫ్ డెహ్లీ వాలే సాహెబ్ రహమతుల్లా అలైహి గంధం ఉరుసు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సోదరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా బీసీ జనార్దన్ రెడ్డి తరపున రూ.లక్ష ఖవాలి సింగర్లకు అందించారు.కార్యక్రమంలో పట్టణ టీడీపీ మైనారిటీ నాయకులు సయ్యద్‌హుస్సేన్, నియాజి, రోషన్, అహ్మద్ హుస్సేన్, మహబూబ్‌బాషా, అబ్దుల్ ఖాదర్, ఈద్గా మొహమ్మద్ రఫీ, జాఫర్ హుస్సేన్, నాసిర్ హుస్సేన్, అమీర్జాన్ ఎస్ ఖజా ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఫిర్యాదుకు అవకాశం

విశాలాంధ్ర -రుద్రవరం: మండలంలోని రెండో విడత భూ రీసర్వే జరిగిన 4 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఎవరైనా భూ సమస్యలపై అభ్యంతరాలు, సమస్యలపై ఫిర్యాదులు చేసుకోవచ్చని తహసీల్దార్ రవీంద్ర ప్రసాద్ భూ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్‌బాషాలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఫేజ్-2లో భాగంగా రీసర్వే జరిగిన 4 గ్రామాలైన టి.లింగందిన్నె, శ్రీరాంగాపురం, చిలకలూరు, మందలూరు గ్రామాల్లో జరిగిన రీసర్వేలో రైతులకు వారి పొలముల విషయంలో ఏమైనా అభ్యంతరాలున్నా, సమస్యలున్నా మరొక అవకాశంగా అప్పీలు చేసుకొనుటకు అవకాశం ఇచ్చిన్నట్లు తెలిపారు. సదరు గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. 5న. టి.లింగందిన్న 6న శ్రీ రంగాపురం 8న చిలకలూరు 9న మందలూరు గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.రైతులు గ్రామ సభకు హాజరై..ఏవైనా అభ్యంతరంలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని వారు రైతులను కోరారు.

ఘనంగా బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – నందికొట్కూరు : స్థానిక సిరి ప్లాస్టిక్ ట్రేడర్‌లో బిజెపి జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు గురువారం బిజెపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి నందికొట్కూరు పట్టణ కార్యదర్శి సాయి మహేష్, నాగాలూటి గోకారి, కార్యకర్తలు రాంబాబు నాయుడు, నవీన్‌కుమార్, నిఖిలాచారి, వేణు, నాగేంద్రప్రసాద్, శ్రీనివాస ఫర్టిలైజర్ అధినేత శ్రీనివాసులు, రాజశేఖర్, బాబు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ ఫల మంత్రాక్షింతలు కరపత్రాలు అందుచేత

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : అయోధ్యలో ఈనెల 22న వైభవంగా జరిగే భవ్య శ్రీరామ మందిర ప్రతిష్టను పురస్కరించుకుని కోవెలకుంట్లలో వెలసిన శ్రీశ్రీశ్రీ మారెమ్మ దేవత ఆలయం తరపున ఫల మంత్రాక్షింతలు కరపత్రాలు, గ్రామంలో ఆర్.ఎస్.ఎస్.వి.హెచ్.కార్యకర్తలకు అందజేశారు. ఈసందర్భంగా శ్రీ తసీతా రాముల వారి ఫల మంత్రాక్షితలు స్థానిక గాంధీ సెంటర్ నుండి ప్రారంభించి సభాపతి రోడ్డు, ఎల్ఎం కాంపౌండ్, కుమ్మరి వీధి, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ రోడ్ గల వీధులలో పంపిణీ చేశారు. గురువారం శ్రీరామ నగర్, మరియు స్వామి నగర్ నందు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ కోవెలకుంట్ల సబ్‌డివిజన్ ధర్మ ప్రచారక్ గుల్లోల్ల వెంకటసుబ్బయ్య, బిజ్జిగాళ్ళ లింగన్న, హుస్సేనప్ప, మైకేల్, శ్రీనివాసులు, శోభారాణి, రంగస్వామి, దమాల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పట్టణ ఉపాధ్యక్షులుగా నాగరాజు

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్ : రాష్ట్రంలో వైసీపీ జెండా మోసినపార్టీ నాయకులకు కార్యకర్తలకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని వైసీపీ పట్టణ ఉపాధ్యక్షులు వరకవి నాగరాజు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర వైసీపీ పార్టీ అధిష్టానం జారీ చేసిన నామినేటెడ్ పదవుల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన నాకు అవకాశం ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు శిల్ప కార్తీక్‌రెడ్డితో పాటు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాజకీయంగా ఆర్థికంగా నన్ను అన్ని విధాలుగా ఆదరించిన 16వ వార్డు కౌన్సిలర్ విజయ్ చౌదరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

తిరిగి సొంత గూటికి చేరుకున్న నాయకులు

విశాలాంధ్ర -వెలుగోడు : వైసీపీ పార్టీ విధానాలు నచ్చకపోవడంతో తిరిగి సొంత గూటికి 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వెలుగోడు మండలం లోని గుంతకందాలలో గురువారం మాజీ సర్పంచ్ స్వామినాయక్, వెంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు, చిన్న మౌలాలి ఆధ్వర్యంలో సుమారు 15 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంపార్టీ సొంత గూటికి చేరుకున్నారు.మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వెంకటరమణ అధ్యక్షత న జరిగిన సమావేశంలో బుడ్డా మాట్లాడుతూ టిడిపి హయాంలో నే అభివృద్ధి జరిగింది తప్ప 5 ఏళ్ళ వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం రైతులకు సాగునీరు , నిప్పుల వాగు వెడల్పు కార్యక్రమంలో రైతులు భూములు కోల్పోతే అసైన్డ్ లేకపోయినా, రిజిస్ట్రేషన్ లేకున్నా అధికారులతో కొట్లాడి ఎకరాకు 5 లక్షల రూపాయల నష్ట పరిహారం ఇప్పించామని అన్నారు.వేల్పనూరు వద్ద ఒకే రోడ్డును మూడుసార్లు ప్రారంభోత్సవం చేసిన ఘనత శిల్పాకే దక్కుతుందని విమర్శించారు.ఇళ్ళ నిర్మాణానికి టీడీపీ రూ.2.50 లక్షలు ఇప్పించామని అన్నారు. జగన్ కు ఒక్కసారి ఓటేసి మోసపోయారని, మళ్ళీ మోసపోవద్దు అని చెప్పారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లాల కృషుడు, మాజీ సర్పంచులు గాంధ్ల శివన్న, అబ్దుల్ కలాం, టీడీపీ నాయకులు శేషిరెడ్డి, రఘుస్వామి రెడ్డి, ఖలీలుల్లాఖాన్, నాగశేఖర్, హుస్సేన్, నాగస్వామి, పాపయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘ గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర – నంద్యాల: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండని, వాటికి సంబంధించిన రాష్ట్ర మహాసభల పోస్టర్లను రైతు సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నంద్యాల సీపీఐ కార్యాలయంలో జిల్లా కమిటీ ఇన్చార్జ్ కె.భాస్కర్, కో-కన్వీనర్ సోమన్నలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) 18వ రాష్ట్ర మహాసభలు8,9,10 తేదీల్లో రాజమండ్రి పట్టణంలో జరగనున్నట్లు తెలిపారు. తీవ్ర వర్షాభావ కరువు పరిస్థితులలో జరుపుకుంటున్న ఈ 18వ రాష్ట్ర మహాసభలు రైతుఉద్యమాలకు, పోరాటాలకునాంది కానున్నాయని,రైతులకు కల్తీ లేని విత్తనాలు, ఎరువు మందులు అందించడంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వాలు విఫలం చెందుతూనే ఉన్నాయన్నారు. ప్రతిఏటా రైతునష్టపోతునే ఉన్నాడని, మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు ప్రకృతి వైపరీత్యాలతో రైతు ప్రతి సంవత్సరం కుదేలవుతున్నాడని పేర్కొన్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తూనే ఉందని, కొనాల్సిన టైంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. నంద్యాల జిల్లా రుద్రవరం మండలం చిన్న కంబలూరు గ్రామంలో అప్పుల బాధతో మరణించిన యువ రైతు నాగప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ ఇన్చార్జ్ కె.భాస్కర్, కో-కన్వీనర్ సోమన్న డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాముడు, మద్దిలేటి మాభాష, రఫీ, నూర్‌భాషా పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్ -ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర- రుద్రవరం : అవ్వా తాతలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పెన్షన్ రూ 3 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి కొత్తగా మంజూరైన 103 పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హామీలన్నిటిని నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి కి దక్కుతుందన్నారు. అవ్వ తాతలకు ఇచ్చిన హామీని నెరవేర్చి వారికి చేదుడుగా నిలిచారన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని మరల ఆశీర్వదించి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ మబ్బు బాలస్వామి, వైసిపి సీనియర్ నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య, మద్దిలేటి, వైసిపి నాయకులు దేవగుడి జాకీర్ హుస్సేన్, హరి నగరం వైసిపి నాయకుడు సవరం నాగముని, పలువురు అధికారులు ,ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

సారూ..మాకు వ్యవసాయ భూమి ఇప్పించండి..!

విశాలాంధ్ర- రుద్రవరం: సారూ... మాకే వ్యవసాయ భూమి ఇప్పించండి.. మేము కూడా అందరి లాగే వ్యవసాయం చేసుకొని జీవనం గడుపుతామని మండలంలోని ఆలమూరు గ్రామం అంకాలమ్మ చెంచుగూడెం చెంచులు శ్రీశైలం ఐటీడీఏప్రాజెక్ట్ అధికారి బి. రవీంద్రరెడ్డికి విన్నవించారు.అలాగు మా గూడెంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని వారు కోరారు. గురువారం ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం లో భాగంగా శ్రీశైలం ఐటీడీఏప్రాజెక్ట్ అధికారి బి.రవీంద్రరెడ్డి, జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు అంకాలమ్మ చెంచుగూడెం సందర్శించారు.అక్కడి చెంచులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడెంలోని సమస్యలను అక్కడి చెంచులు పీవోకి విన్నవించారు. వారి యొక్క సమస్యలకు ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారుల ద్వారా వారి యొక్క సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే గూడెంలోని చెంచులు వారికి వ్యవసాయం చేసుకునేందుకు వ్యవసాయ భూమి ఇప్పించాలని పీవోను కోరగా జిల్లా కలెక్టర్ ద్వారా మండల తహసీల్దార్‌కు లేఖ పంపించి అందు బాటులో గల వ్యవసాయ భూమి ఇప్పించే ప్రయత్నం చేస్తానన్నారు. గూడెంలో నెలకొని వున్న సమస్యలన్నింటిని పరిష్కారమయ్యే విధంగా చూస్తానని పీవో తెలిపారు.

తనకు మద్దతిచ్చి అండగా నిలిచిన అందరికి ధన్యవాదములు

విశాలాంధ్ర – నంద్యాల: తనను అరెస్ట్ చేసిన సమయంలో తనకు మద్ద తిచ్చి అండగా నిలిచిన అందరికి రాయలసీమ సాగునిటీ సాధనా సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ధన్యవాదములు తెలిపారు. ఈసందర్భం గా రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏర్వ రామచంద్రా రెడ్డి అధ్యక్షతన గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బొజ్జా మాట్లాడుతూ రాయలసీమ హక్కుల సాధన దిశగా చేస్తున్న కార్యక్రమాలలో తనను అరెస్టు చేసిన సందర్భంగా రాయల సీమ వివిధ ప్రాంతాలలో ఆందోళనలు, నిరసనలు చేపట్టి సంఘీభావం తెలియజేసిన రాయలసీమ ప్రజా సంఘాలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సీమ సాగునీటి, ఇతర మౌళిక వసతుల కోసం రాజకీయాలకు అతీతంగా రైతు సంఘాల పోరాటాన్ని గుర్తించి, కొనియాడిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇప్పటికైనా తాత్కాలిక కలెక్టరేట్ ను తక్షణమే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి తరలించి, భారతదేశంలో గుర్తింపు పొందిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిరక్షించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమకు రాజ్యాంగ బద్ధంగా బచావత్ ట్రిబ్యునల్, రాష్ట్ర విభజన చట్టం కల్పించిన హక్కులను భంగం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 6, 2023న తెచ్చిన చీకటి చట్టాన్ని వ్యతిరేకించే దిశగా ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకుపోతానని, తనకు సంఘీభావం తెలియజేసే సందర్భంలో ఎమ్మెల్యే శిల్పా హామీ ఇచ్చినందకు శిల్పాకు ధన్యవాదాలు తెలియజేశారు.

వినలేదు.. మాట్లాడలేదు.. చూడలేదంటూ అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర -చాగలమర్రి: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడిగా మంచి పరిపాలన తెస్తాడని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాడని నమ్మిన మాకు అన్యాయం చేశాడని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీల నిరవధికంగా నిరసన దీక్షలు గురువారం నాటికి 24వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగాఅంగన్వాడీలు బైఠాయించి చెవులు, నోరు , కళ్ళను మూసుకొని నిరసన చేశారు. అనంతరం అంగన్వాడీలు మాట్లాడుతూ ఎన్నికల ముందు నేను ఉన్నాను,నేను విన్నాను, నేను చూశాను అని చెప్పి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని జాప్యం చేస్తున్నారన్నారు. రాజన్న రాజ్యంలో తమకు ఈ దుస్థితి వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యక్తికి అధికారం అప్పగించడం నిజంగా మేము చేసిన తప్పే అంటూ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు,చంద్రకళ, మండల నాయకురాలు వహీదా, ఇందుమతి,హసానమ్మ, సీఐటీయూ నాయకురాలు పద్మావతి, సంజీవమ్మ, నాగమణి, వై.పద్మావతి టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

విశాలాంధ్ర – నంద్యాల : ఏపీ మున్సిపల్ కార్మికుల సమ్మె 2వ రోజుకు చేరింది.గురువారం మునిసిపల్ కార్యాలయం నుండి పెద్దఎత్తున మునిసిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీగా సంజీవనగర్ గేటు వరకు వెళ్లి తిరిగి నినాదాలు చేసుకుంటూ మునిసిపల్ కార్యాలయం చేరుకున్నారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావ్,పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, ట్రెజరర్ ప్రసాద్‌లు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేయుచున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లతో పాటు ఆయా విభాగాల్లో విధులు నిర్వహించే కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పంద కార్మికులకు ధరలకనుగుణంగా కనీస వేతనాలు రూ.26 వేలు, టైం స్కేల్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలాని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీనివాసులు, శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి ప్రతాప్, సహాయ కార్యదర్శి శివ రాముడు, నాయకులు మస్తానయ్య, మద్దయ్య, లక్ష్మమ్మ మద్దిలేటి చిన్నమ్మ లలితమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనంఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2వ రోజు అధ్యక్షతన రెండో రోజు సమ్మె జరిగింది. కార్యక్రమానికి సంఘీభావంగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి.జాఫర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకవడంతో తప్పని సమయంలో మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెలకు దిగడం జరిగిందన్నారు. సీపీఐ ఎప్పుడు కూడా వారి పక్షాన పోరాడి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం అయ్యేంతవరకు వారి వెన్నంటే ఉంటుందన్నారు. మద్దతుగా సీపీఐ నాయకులు ప్రతాపు, వెంకటశివుడు, స్వాతి, యేసేపు,మూర్తుజావలి, లీలావతి ఏఐటీయూసీ నాయకులు చాంద్బాషా,లాలు మద్దతు తెలిపారు.

ఓటు వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర -రుద్రవరం: త్వరలో జరగనున్న ఎన్నికలకు ప్రజలు వినియోగించుకునే ఓటుపై ఓటర్లకు అవగాహనా కార్యక్రమాన్ని గురువారం అధికారులు నిర్వహించారు. ఎన్నికల ఉన్నతాధికారులు, తహసీల్దార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆలమూరు, చిత్తరేనివల్లి, ముకుందాపురం, హరినగరం గ్రామాల్లో అధికారులు ఓటువినియోగంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో వీఆర్వోలు ఓబులేసు, మౌనిక, నరసింహుడు, బిఎల్వోలు ఉన్నారు.

ప్రజా ఆశీస్సులు టీడీపీకే -భూమా

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : రాష్ట్ర ప్రజలందరికీ ఆశీస్సులతో నాలుగు నెలల్లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణం చేస్తారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం గోస్పాడు మండలంలోని జిల్లెల్ల, యాళ్లూరు, రాయపాడు, జూలేపల్లె గ్రామల్లో భూమా బ్రహ్మానంద రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. దీంతో ఆయా గ్రామాల నాయకులతో కలవడంతో నూతన ఉత్సాహం నెలకొంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జగరనున్న సాధారణ ఎన్నికల్లో టీడీపీ విజయఢంక మోగించడంతో సీఎంగా చంద్రబాబు అధికారం చేపడతారని ఆశా భావం వ్యక్తం చేశారు.బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారంటీ అనే నినాదంతో ప్రతి కార్యకర్త ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని భూమా పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో గోస్పాడు, ఎం.క్రిష్ణాపురం, యాళ్లూరు, జిలెల్ల, జులేపల్లె ముఖ్య నాయకులు, కార్యకర్తలు భూమా వెన్నంటి ప్రచారం చేపట్టడంతో కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది.

అడవుల్లో శాఖాహార జంతువుల గణన

విశాలాంధ్ర-రుద్రవరం: రుద్రవరం అటవీరేంజ్ పరిధిలోని నల్లమల అడవుల్లో శాఖాహార జంతువుల గణన చేపట్టినట్లు రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు.గురువారం స్థానికకార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈనెల 3 నుంచి 5 వరకు రుద్రవరం రేంజ్‌లోని 5 సెక్షన్లో గల14 బీట్ లలో ఆయా ఫారెస్ట్ సిబ్బంది ప్రతి బీట్ ఏరియాలో 2 కి.మీ. పొడవునా ఉదయం 6:30 నుంచి 9:30 సాయంత్రం 4:30 నుంచి 6 గంటల వరకు సిబ్బంది జంతువుల సంచరించే సమయంలో సెల్ ఫోన్ మొబైల్‌లో యాప్ ద్వారా ఫోటోలు సేకరిస్తారన్నారు. ఇందులో జంతువుల ఫోటోలు ద్వారా గుర్తించి వాటి డేటాను శ్రీశైలంలోని బయోల్యాబ్‌కు పంపడం జరుగుతుందన్నారు. అడవుల్లో ఉండే జింకలు, కొండగొర్రెలు, దున్నలు, అడవి పందులు, తదితర జంతువులవివరాల ఘనన అధికారులు చేపట్టారన్నారు.అడవుల్లో శాఖాహార జంతువులు ఎక్కువగాఉన్నట్లయితే మాంసాహార జంతువులు కూడా ఎక్కువ సంఖ్యలో ఉంటాయన్నారు. దీంతో జీవవైవిద్యము తో పాటు అడవులు అభివృద్ధి చెందుతాయన్నారు.

అన్ని రకాల సేవలు అందుబాటులోకి...

విశాలాంధ్ర-అవుకు:సామాజిక ఆరోగ్య కేంద్రం లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విభాగాల వైద్యులు ఉన్నారనీ, ప్రజలు అన్నిరకాల వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డా.అభినయ్ కోరారు. గురువా రం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎం.చాణిక్య నాయక్ పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లడంతో సహచర వైద్యులు, సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సహచర వైద్యులు మాట్లాడుతూ డా.చాణిక్య నాయక్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించి ప్రజల మన్ననలు చూరగొన్నారన్నారు.పనిచేసే ప్రాంతంలోని ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుం టాయన్నారు. ప్రస్తుతం ఇక్కడ ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తున్నారన్నారు.ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉద్యోగ ప్రస్థానం లో బదిలీలు, పదోన్నతులు సహజమన్నారు. కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు కళ్యాణ శ్రీనివాస్, అనస్తీసియా వైద్యుడు పి.రవికుమార్, జనరల్ సర్జన్ వైవి. జయరాముడు, దంతవైద్యుడు రవికుమార్, ఇందిరా కళ్యాణి, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు యమున, ఎం.కళాప్రపూర్ణమ్మ, అనసూయమ్మ, పుష్పావతి, కామాక్షి, అమర్వతి, రత్నమ్మ, మహేష్, అనూష, సుజాత , సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువైంది

విశాలాంధ్ర -బనగానపల్లి: రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. స్థానిక రాంభూపాల్ నగర్ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ ఇంటింటికి తెలుపుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికలలో బీసీ జనార్దన్‌రెడ్డి, చంద్రబాబులను తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పట్టణఅధ్యక్షుడు ఖాసింబాబు, ఉప సర్పంచ్‌బురానుద్దీన్, నియోజవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు రాయల సీమ సలాం, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూషణ, రామ మద్దిలేటిరెడ్డి, కొణిదెల పుల్లారెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 05, జనవరి 2024

పారిశుధ్య కార్మికులను రోడ్డు పాలు చేసిన సీఎం

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను, క్లాప్ ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు విన్న పాలు చేసిన పట్టించుకోకుండా కార్మికులను రోడ్డుపాలు చేసి వాళ్ళ జీవితాలతో చలగాటం అడుతున్నారని ఏఐటీయూసీ,సిఐటియు, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమ్మె చేస్తూ,సమ్మె శిబిరం నుండి పెద్ద ఎత్తున కార్మికులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ శివ సర్కిల్ వరకు ర్యాలీగా వెల్లి రావడం జరిగింది.అనంతరం మధ్యాహ్నం రిక్రియేషన్ క్లబ్ ముందు ఉన్నా రోడ్డుపైనే కార్మికులు భోజనం చేసి నిరసన తెలియచేశారు. ఏఐటీయూసీ తాలూకా సహాయ కార్యదర్శి జి రంగన్న, సిఐటియు పట్టణ కార్యదర్శి రాముడు, ఐఎఫ్టియూ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో పారిశుధ్య కార్మికుల విషయంలో అనేక వాగ్దానాలు చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వాళ్లను రెగ్యులర్ చేస్తామని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తాం, రిటైర్మెంట్ బెనిఫిట్ తో గ్రాట్యుటీ వంటివి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పైబడిన ఇప్పటివరకు ఏ ఒక్క పారిశుద్ధ కార్మికుడికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చిన దాఖలు లేవని వారు తెలిపారు. సమ్మెకు మద్దతుగా మున్సిపల్ ఉద్యోగులు సంఘీభావం తెలిపారు.

తడకనపల్లె పాఠశాలలో ఎవరి గోల వారిదే

ఇబ్బందులు పడుతున్న పిల్లలు

పట్టించుకుని అధ్యాపకులు, సిబ్బంది

విశాలాంధ్ర – కల్లూరు: తడకనపల్లె ప్రభుత్వ స్కూల్లో ఎవరి గోల వారిదే అన్న చందాగా మారి పిల్లలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడు అయ్యాడని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ మేరకు మండల పరిధిలోని తడకనపల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన విషయంలో పిల్లలకు కనీసం తాగేందుకు నీళ్ల లేక అవస్థలు పడుతున్న సంబంధిత అధ్యాపకులు వంట నిర్వాహక సిబ్బంది మాత్రం తమకేమి పట్టి పట్టనట్లు భోజనం వడ్డించామా వెళ్ళామా అన్న చందాగా తీరు మారడంతో పిల్లలు తీవ్ర ఇకట్లు పడుతున్నట్లు తెలుస్తుంది. గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వంట నిర్వాహకులు గుడ్లు ఇచ్చారు కానీ వాటిని ఒలువకుండా ఇవ్వడంతో కొంతమంది పిల్లలు వారికి తినడం సరిగా తెలియక గుడ్డు పైన తొప్పతో సహా తిని అవస్థలు పడిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు దృష్టికి తీసుకెళ్లి అడగగా వంట నిర్వాహకులు ఈరోజు మాత్రమే గుడ్లను ఒలువకుండా ఇవ్వడం జరిగిందని మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటామని తెలిపారు. అన్నం తిన్న పిల్లలు తాగునీటి కోసం పాఠశాల ముందు ఉన్న పైపులు లీక్ అవుతున్న చోట ప్లేట్లను తీసుకెళ్లి ప్లేట్లో నీళ్లు పట్టుకుని తాగే పరిస్థితులు దాపరించాయి. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులు వేచి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను సదుపాయాలను కల్పిస్తున్నామని గొప్పలు చెబుతుంటే మరోవక్క ఉపాధ్యాయులు మాత్రం వచ్చామా వెళ్ళామా అన్న చందాగా పాఠశాల నిర్వహణలో ఘోరంగా విఫలం చెందారని ప్రజలు మండిపడుతున్నారు. ఒకపక్క విద్యార్థులు భోజనాలు తింటుంటే మరి కొంతమంది విద్యార్థులు అటు ఇటు తిరుగుతూ కనిపించగా మరి కొంతమంది విద్యార్థులు తరగతి గదిలో అల్లర్లు చేస్తూ కనిపించారు. అధ్యాపకులు మాత్రం కొంతమంది విద్యార్థులు మోకాళ్ళపై నిలిచి ఉండలేక కింద పడిపోతున్న పరిస్థితులు పాఠశాలల్లో దాపురించాయి. పాఠశాల నిర్వహణపై ఉపాధ్యాయులు తమకేమి పట్టినట్లుగా ఉండడంతో పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పిల్లల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునవృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నోటీసులు దగ్ధం చేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర– కర్నూలు సిటీ: రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ అంగన్వాడీలు నోటీసులను దగ్ధం చేశారు. అంగన్వాడీల సమ్మె సైతం గురువారం కొనసాగింది. ధర్నా చౌక్‌లో అంగన్వాడీలను 5న విధు లకు హాజరు కావాలని ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎ చంద్రశేఖర్, సిఐటియు నగర్ కార్యదర్శి సిహెచ్ సాయి బాబా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోఏఐటీయూసీ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి అంజిబాబు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యస్ మునెప్పలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ బెదిరింపులకు దిగుతూ నిర్బంధాలను కొనసాగిస్తున్నదని చెప్పారు.కొన్ని చోట్ల మహిళలని చూడకుండా పోలీసులు అతి దారుణంగా ప్రవర్తిస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మహిళల పట్ల ఉన్న గౌరవం ఇదేనా అని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకుని వెంటనే యూనియన్ నాయకులతో చర్చించి వారు కోరుతున్న విధంగా పరిష్కారం చేసి సమ్మెను విరింపజేయుటకు కృషి చేయాలని వారు కోరారు.సమ్మెకు జనసేన పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి,విజయ్ యాదవ్, కిరణ్ కుమార్, మధు, సిఐటియు నగరనాయకులు కె సుధాకరప్ప, ఎస్ మహమ్మద్,ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు రేణుకమ్మ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్‌లను మార్పు చేయాలి

విశాలాంధ్ర –హొళగుంద : గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా చేయడానికి నిర్మించిన ఫిల్టర్ బెడ్ నాచు,పాచి పిచ్చి మొక్కలు అపరిశుభ్రతతో ఉన్నదని ప్రజలు ఆరోపించారు.కలుషిత నీటిని గ్రామంలో సరఫరా చేయడం వల్ల స్నానం చేస్తే ఒళ్లంతా దురదగా ఉంటుందని శరీరమంతా గజ్జి వస్తుందని ప్రజలు ఆరోపించారు.ప్రతినెల ఫిల్టర్ బెడ్డును అధికారులు శుభ్రం చేసి ప్రజలకు క్లోరినేషన్ గల నీటిని అందించాల్సిన బాధ్యత ఎంతో ఉన్నది. ఎండిఓ ఆఫీస్ కార్యాలయం పక్కనే ఉన్నప్పటికీ అధికారులు కలుషిత నీటిని సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు .బెడ్లు పాచి, నాచు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడం వల్ల దుర్వాసన వస్తుందని ప్రజలు వాపోయారు .కలుషిత నీటిని త్రాగితే డయేరియా అంటుకొని అనారోగ్యాలకు పాలవుతున్నామనీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనసంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఫిల్టర్ బెడ్ ను పరిశుభ్రం చేసి మంచినీరు సరఫరా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ విచారించగా పని ఒత్తిడి వల్ల ఫిల్టర్ బెడ్ ను క్లీన్ చేయలేకపోయామని వెంటనే ఫిల్టర్ బెడ్ ఉన్న నాచు..పాచి, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రంగా చేసి ప్రజలకు మంచినీరు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఫించన్ పెంచాలంటూ సీఎం జగన్ ఫోటో దగ్ధం

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : పింఛన్ రూ 6వేలకు పెంచాలని,ఆర్.పి.డబ్యూడి యాక్టు 2016 అమలు చేయాలని కోరుతూ విభిన్న ప్రతిభావంతుల ఆందోళన చేపట్టారు. గురువారం కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశంపార్టీ విభిన్న ప్రతిభా వంతుల విభాగం రాష్ట్ర ప్రధనకార్యదర్శి కురువ యల్లప్ప అధ్యక్షతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిష్టిబొమ్మ తగులపెటే కారిక్రమము తలపెట్టగా, పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ వెనక్కి తగ్గని విభిన్న ప్రతిభావంతులు సీఎం ఫొటోస్ తగులబెట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుమ్మరి మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి మాగ్బుల్ బాషా, కోడుమూరు నియేజకవర్గ ప్రధాన కార్యదర్శి మదయ్య, గూడూరు మండలం అధ్యక్షులు ఉసేన్ లు పాల్గొన్నారు.

విఓఏలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం స్థానిక వైకేపీ కార్యాలయంలో విఓఏలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీ శ్రీనివాసులు మాట్లాడుతూ విఓఏలు, పొదుపు సంఘాల్లో ఉన్న నిరుపేద మహిళలను గుర్తించి వారి పేర్లను రిజిస్టర్ నమోదు చేయాలి.నిరుపేద మహిళలకు పొదుపు లక్ష్మి గ్రూపుల ద్వారా వారికి రుణాలు ఇప్పించి జీవనోపాధి కల్పించి వారికి ఆదాయాలు పెరిగేలా సలహాలు సూచనలివ్వాలన్నారు.మహిళలు ఆదాయాలు పెంచుకోని సుస్థిరంగా బలోపేతం చేసుకునే విధంగా మహిళలకు తెలియజేయాలని విఓఏలకు సూచించారు.రైతుమహిళా సంఘాలు కూడా తయారు చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సు లో ఇన్చార్జి ఏపిఎం ముక్కన్న,చంద్రకళ,సీసీలు లలితా రాణి, శకుంతల, వీరకష్టుడు,వెంగన్న,రంగశ్రీ విఓఏలు పాల్గొన్నారు.

షర్మిల రాకతో ఠీకి పూర్వ వైభవం

విశాలాంధ్ర– ఆదోని రూరల్: తెలంగాణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్వవైభవం తీసుకురావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంటప్ప ధీమా వ్యక్తం చేశారు.గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై ఉన్న నమ్మకంతోనే షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీతో దేశ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు. దివంగత నేత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు తండ్రి ఆశయాలను నెరవేర్చకపోయినా, కూతురుగా షర్మిల తండ్రి పేరు నిలబెడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నదే షర్మిల లక్ష్యంతో కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని తెలిపారు. షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మేము సంసిద్ధంగా ఉన్నామని విజ్ఞప్తి చేశారు. గతంలో పార్టీలో పనిచేసిన పూర్వపు నాయకులు, ప్రస్తుత అధికార పార్టీలో ఉన్న నాయకులకు ఎల్లప్పుడూ ఆహ్వానం ఉండే ఉంటుందని చెప్పుకొచ్చారు. టీడీపీ-వైసీపీలు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని అభిప్రాయపడుతున్నట్లు తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదాతో అయిన సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ కార్యదర్శి సాయినాథ్,యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్ , శ్రీనిత్,సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర – దేవనకొండ రూరల్ : అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నట్లు ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాధిక, రాధా తెలియచేశారు. గురువారం మండల కేంద్రమైన దేవనకొండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీ సమావేశం ఆశ యూనియన్ నాయకురాలు రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం. నరసరావు, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి తులసి, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాధిక, రాధా మరియు ఏఐటియుసి మండల నాయకులు బడే సాహెబ్, రవికుమార్, ఆశ కార్యకర్తలు అరుణ, విజయలక్ష్మి, భాగ్యమ్మ, పాల్గొన్నారు.

పత్తికొండ: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 18 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ముట్టడికి వెళుతున్న అంగన్వాడీలను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.

ఆదోనిటౌన్: ఏపీ సీఎం జగన్ ఓ వచ్చి అబద్దాలకోరు అని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ గౌరవాధ్యక్షులు టీ.వీరేష్ అన్నారు. గురువారంతో సమ్మె 24వ రోజుకు చేరుకుంది.కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ. విజయ్ నాయకులు గౌసియాబి, జానకి, ప్రభావతి, ఈరమ్మ, శారద, గీత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర : అంగన్వాడీలు చే పడుతున్న సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా 3వ తేదీ నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకోవడంతో దానిని వ్యతిరేకిస్తూ గురువారం అంగన్వాడి వర్కర్ల యూనియన్ నాయకురాలు ఉరివేసుకొని స్థానిక తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ఆవరణంలో నిరసన వ్యక్తంచేశారు.నిరసనలో భాగంగా ప్రభుత్వం నిర్లక్ష్యానికి మనస్తాపానికి గురైన అంగన్వాడివర్కర్లు మద్దిలేటమ్మ, లక్ష్మీశ్వరమ్మ,మహబూబీ, షభానా, సుకన్య, హెప్సిబా మొదలకువ అరు ఉరివేసుకునేందుకు ప్రయత్నించారు.కార్యక్రమంలో క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, వరలక్ష్మి, శిరీష, సుజాత, రేణుక, విజయలక్ష్మి, పుష్పావతి, సంధ్య, దాదాపు 200ల వుంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధించాం -జడ్‌పీ ఛైర్మన్

విశాలాంధ్ర– కర్నూలు జిల్లా పరిషత్ : ఉమ్మడి జిల్లా పరిధిలోని అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతోనే రెండేళ్ల తన పదవీ బాధ్యతలు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని జడ్‌పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం జడ్‌పీలోని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఈవో,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్‌పీ చైర్మన్ మాట్లాడుతూ తనపై సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లా ప్రజా పరిషత్తు అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు అత్యంత పారదర్శకంగా, అవినీతికి, ఆశ్రిత పక్షపాతమునకు చోటివ్వకుండా, స్వచ్ఛమైన పాలన నందించుట ద్వారా మాపై పెద్దలు వుంచిన విశ్వాసానికి, నమ్మకానికి ఏ మాత్రం వమ్ము చేయకుండగ, జిల్లా ప్రజా పరిషత్తు ద్వారా పరిపాలన సాగించామని సవినయంగా పేర్కొన్నారు. 2022 ఏప్రిల్,04 నుండి అమలులోనికి వచ్చిన జిల్లాల పున:ర్విభజనతో పాటు నూతనంగా ఏర్పాటైన పత్తికొండ, డోన్, ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ల ప్రాతిపదికన, రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖద్వారా జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్.నెం.01, మేరకు డివిజన్ల అభివృద్ధి అధికారుల పోస్టులను పత్తికొండ, డోన్,ఆత్మకూరుల్లో ఏర్పాటు చేశామన్నారు.తద్వారా కర్నూలు -03,నంద్యాల -03 డివిజనల్ డెవలప్మెంటు అధికారుల కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీంతో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడంతో మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల పదోన్నతులలో నెలకొన్న ప్రతిష్టంబన తొలగి, నేడు అర్హులైన మండల పరిషత్తు అభివృద్ధి అధికారులకు అలాగే దిగువ కేడర్ల సిబ్బంది పదోన్నతులు సజావుగా సాగుతోందన్నారు. పెండింగ్ అంశాలను ఆర్థికమంత్రి బుగ్గన రాజారెడ్డి సూచనల మేరకు ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని జడ్‌పీ చైర్మన్ తెలిపారు. అంతకు ముందు తన రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

వజ్రోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : ఈనెల 12 13 తేదీల్లో జరిగే ఎస్టీ వజ్రోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు పిలుపునిచ్చారు. ఎస్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గురువారం వజ్రోత్సవాలను పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈనెల 4 నుంచి 6 వరకు ఎస్టీయు ఆధ్వర్యంలో లక్ష మొక్కల నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో గురువారం పట్టణ పరిధిలో ఆర్ఆర్ లేబర్ కాలనీ మునిసిపల్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలు, సంతపేటలో బాయ్స్ అండ్ గర్ల్స్ పాఠశాలలు, అర్ధగేరి బసవన్న గౌడ్, అంబర్పేట మున్సిపల్ పాఠశాలలో 100 మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మునిసిపల్ చైర్ పర్సన్ బోయ శాంత పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రమేష్ నాయుడు, వీర చంద్ర యాదవ్ మాట్లాడుతూ విద్యారంగ సేవలు ఆత్మ అభిమానమే నినాదంగా నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి జూన్ 9 1947లో ఎస్ టి యు ఆవిర్భవించింది అన్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తు కి పాటుపడుతూ ఉపాధ్యాయుల ప్రయోజనాలు ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తూ సమస్యల పరిష్కార దిశలో తొలి పిఆర్సి సాధన నుండి అకుంఠిత దీక్షతో అప్రెంటిస్ వెట్టిచాకిరి నుండి విముక్తి పొందికలిగామన్నారు. హైదరాబాద్ స్టేట్ టీచర్స్ యూనియన్ నుండి ఎస్టీయూ ఏపీగా అడుగడుగునా ప్రత్యేకతను చాటుకుందన్నారు. కమ్యూనిస్టు గత వైభవాన్ని స్మరిస్తూ మహానుభావా నాయకుల త్యాగనిరతిని పిలుచుకొని, వర్తమానాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా నిర్మించే లక్ష్యంతో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పునరా అంకిత అవుతున్న గొప్ప చరిత్రత్మక సందర్భం అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్కు శాలువ కప్పి పూలమాలతో సన్మానం చేశారు.పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రవి,జంబులయ్య,వీరేష్ గురు రాజా, రాముడు,నగేష్,గంగ నాయక్,భాస్కర్ ఆచారి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కోసం వలస పోతున్న ప్రజలు

విశాలాంధ్ర -హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో గురువారం బీసీ కాలనీ ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్లారు ఉపాధి కోసం వ్యవసాయ పనులకు కూలి వెళదామన్న పనులు దొరకటం లేదని ప్రజలు ఆరోపించారు . నిత్యావసర సరుకులతో పాటు బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయని కుటుంబాన్ని ఎలా సాగాలని అధికారులను ప్రశ్నించారు .మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లిన నెల గడిచిన డబ్బులు బ్యాంక్ అకౌంట్ లో జమ కాలేదని ప్రజలు ఆరోపించారు .గుంటూరు, నంద్యాల తదితర పట్టణ ప్రాంతాలకు ఉపాధి కోసం ప్రజలు బాడుగ వాహనాలను తీసుకొని పిల్ల పాపలతో కట్టబట్టలతో తరలి వెళ్లారు. ప్రజలు వలస వెళ్లడంతో వారిని వీడ్కోలు పలకడానికి వచ్చిన బంధువులు మిత్రులు ఏడుస్తూ పిల్లాపాపలను జాగ్రత్తగా చూస్తూ వెళ్లాలని రోదించారు .వర్షాలు లేక ఉపాధి దొరకక తాము వలస వెళ్లి ఉపాధి పొందుతున్నామని వ్యవసాయ కూలీలు చెక్కలకోట లక్ష్మన్న ,కురుకుంద లక్ష్మన్న, సిద్ధప్ప ,తిమ్మన్న ,ముత్తమ్మ ,ముకమ్మ ,సుంకమ్మ, హనుమంతమ్మలు ఆరోపించారు .రోజుకు 500 రూపాయలు కూలి వస్తుందని వచ్చిన నగుదు తో ఉపాధి పొందుతామని కుటుంబాలతో సంతోషంగా ఉంటామని పేర్కొన్నా అందరూ వరుస వెళుతున్నప్పుడు పిల్లలను ఎవరు చూసుకుంటారని అందుకోసమే పిల్ల పాపలతో వలస పోతున్నామని అన్నారు. ప్రజలు వలస బాట పడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని మండల సిపిఐ పార్టీ కార్యదర్శి పెద్ద హ్యా ట మారెప్ప ఆరోపించారు. మండలంలో ప్రజలు వలస వెళ్లకుండా వెంటనే ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే మండలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

దశాబ్దాలు గడిచిన ప్రారంభం కాని భవనం

కమిషన్లకు కక్కుర్తి పడిన కాంట్రాక్టర్లు

ఇబ్బందులు పడుతున్న అంగనవాడి పిల్లలు

చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర – కల్లూరు: దశాబ్దాలు గడిచిన అంగన్వాడి కేంద్ర భవనం ప్రారంభానికి నోచుకోక పిల్లలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడు అయ్యాడని ప్రజల ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలో ఊరు వాకిలి సమీపంలో ఉన్న హంద్రీ పరంబోకులో గత పాలకులు అంగన్వాడి భవనం సొంత భవనం నిర్మించాలనే నెపంతో లక్షల నిధులు మంజూరు చేశారు. వాటి నదులుగా తీసుకున్న కాంట్రాక్టర్లు సబ్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి వారి గుడ్విల్ ను పొంది స్వలాభం కోసం ఆదాయాలను మాత్రం అర్జించడం భవన నిర్మాణ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగలే అక్కడే అన్న చందాగా భవన పరిస్థితి దాపరించిందని ప్రజలు మండిపడుతున్నారు.పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు చేతివాటం ప్రదర్శించి భవననిర్మాణం పనులు పూర్తయినట్లు రికార్డులో నమోదుచేసి గతపాలకులు చేతులు దులువుకున్నారు. సబ్ కాంట్రాక్టర్ మాత్రం తనకు ఇచ్చిన నిధులు నిర్మాణం చేపట్టేందుకు సరిపోలేదని అర్ధాంతరంగా నిర్మాణ పనులను వదిలి వేయడంతో అంగన్వాడి భవనం ఏళ్ల గడిచిన పూర్తికాక నిలిచిపోయింది. ఈ విషయంపై సంబంధిత గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న చెవిటోడు ముందు శంఖం ఊదినట్లు అధికారుల తీరు ఉండిపోయిందని వారిపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలిచిపోయిన అంగన్‌వాడి భవన నిర్మాణ పనులు పూర్తిచేసి పిల్లలకి అందుబాటులోకి తీసుకురావాలని వేడు కుంటున్నారు. లేకపోతే ఇరుకు గదుల్లోనే పిల్లలు మగ్గిపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత ప్రయాణం

విశాలాంధ్ర–పెద్దకడబూరు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 3 గ్యాస్‌సిలిండర్లు, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు ఇవ్వడం జరుగు తుందని మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ తిక్కారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాగిమాన్‌దొడ్డిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు ఇస్తున్న ఆరు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల కోసం పనిచేసే పార్టీ టీడీపీ అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకిరావడానికి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు బాబురావు, బూత్ కన్వీనర్ రాముడు,నాయకులు మీసేవ ఆంజనేయ, వెంకటరెడ్డి,రాఘవేంద్ర స్వామి, నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, హనుమేష్, సోమన్న, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకులు తింటూ నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కర్నూలు నగర పాలకసంస్థ కార్మికులు ఆకులు తింటూ తమ నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమ్మె గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ సమ్మెలో భాగంగా కర్నూలు ఎస్టీబీసీ కాలేజీ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎస్.మునెప్ప, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులుగం మద్దిలేటి, జి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం రెండు రోజుల నుంచి సమ్మె చేస్తున్నారని తెలిపారు.2019 జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల సమస్యలు న్యాయమైనవే వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని చెప్పారని, నాలుగున్నర సంవత్సరమైనా వారి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని,టైం స్కేల్ వర్కర్స్ కి పర్మినెంట్ చేయాలని, జాతీయ పండుగ సెలవులు, సిపిఎస్ రద్దు తదితర ప్రధాన డిమాండ్ లు పరిష్కరించకపోతే ఉద్యమ ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబూలాల్,మాణిక్యం, సవారి, నాగేంద్ర, షాలు, ఏసన్న, రాధా, లక్ష్మిలు పాల్గొన్నారు.

షర్మిల చేరికతో ఆంధ్ర రాష్ట్రం స్వాగతిస్తుంది

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : తెలంగాణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల గురువారం ఢిల్లీలోని జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ గిడుగు రుద్రరాజు, ఏపీ ప్రముఖ నాయకుల ఆధ్వర్యంలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా వేసి సాధనంగా ఆహ్వానించడంతో షర్మిలను ఏపీ కాంగ్రెస్ పార్టీ ఘన స్వాగతం పలుకుతుందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంఎండి నూర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు తండ్రి ఆశయాలను నెరవేరుస్తుందని, ప్రజా సేవే లక్ష్యంతో అడుగులు వేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. షర్మిల రాకతో ఏపీ రాష్ట్రంలో తిరుగులేని పార్టీగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. షర్మిలకు ఆంధ్ర రాష్ట్రంలో మంచి పేరు ఉందని, ఆమె వెంట నడిచేందుకు గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సీనియర్ నాయకులు మొగ్గు చూప వచ్చున్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదా తోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలను కోరారు.

దశాబ్దాలకల నెరవేర్చిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని దూదేకొండ నుండి కొత్తపల్లి వరకు రూ.6.50 కోట్ల వ్యయంతో పూర్తిచేసిన తారు రోడ్డును గురువారం ఎమ్మెల్యే శ్రీదేవిప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తపల్లి ప్రజలు తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేక దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఎన్నికల ప్రచారంలో తమ దృష్టికి తీసుకురాగా, దూదేకొండ-కొత్తపల్లి వరకు తారు రోడ్డు మంజూరుచేయాలని కోరుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి తెలుపగా, సానుకూలంగా స్పందించిన సీఎం తారు రోడ్డు నిర్మాణం నిధులు మంజూరు చేశారన్నారు. కొత్తపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, సర్పంచ్ రెహమాన్, వైస్ఎంపీపీ బలరాముడు, సీపీఐ ఎంపీటీసీ పెద్దఈరన్న, కో-ఆప్షన్ సభ్యులు నజీర్, మాజీ సర్పంచ్ తిప్పయ్య, మండల కన్వీనర్ కారం నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

సామాజిక పెన్షన్లపెంపు పేదలకువరం

సామాజిక పెన్షన్ల పెంపు పేదలకు వరమని ఎమ్మెల్యే శ్రీదేవి తెలిపారు. గురువారం టీటీడీ కల్యాణ మండపంలో వైఎస్ఆర్ పెన్షన్ పెంపు ఉత్సవాల కు ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు రూ.3వేల పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ సామాజిక పెన్షన్ రూ.3వేలకు పెంచుతామని, మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం నేడు పెన్షన్ పెంపు అమలు చేయడం జరిగిందన్నారు. 2024 ఎన్నికలోనూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సర్పంచ్ దీపిక, ఎంపీపీ నారాయణదాసు, జడ్పిటిసి ఉరుకుందమ్మ, వైస్ ఎంపీపీ బలరాముడు, కో ఆప్షన్ సభ్యులు నజీర్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు, సర్పంచులు, పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 05, జనవరి 2024

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

విశాలాంధ్ర -చాగలమర్రి : ప్రభుత్వం 100 శాతం విద్యార్థులు పాఠశాలలో ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. బడి మధ్యలో మానుకున్న విద్యార్థుల ఇంటి వద్దకు ఉపాధ్యాయులు అధికారులు వెళ్ళి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలను పాఠశాలలకు హాజరయ్యేటట్లు చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా తల్లిదండ్రులను అవగాహన పరిచేందుకు మండలం లోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం హెచ్ఎం సింధూర ఆధ్వర్యంలో ముత్యాలపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బర్డ్స్ పాఠశాల విద్యార్థిని- విద్యార్థులు, చదువు విలువ గురించి, ఆటపాటల ద్వారా రోల్ ప్లే, వాటిక, నాట్యంలలో చక్కని సందేశాన్ని ప్రదర్శించారు. తల్లి దండ్రులు బడి మానివేసిన విద్యార్థులను తప్పకుండా పాఠశాలలకు పంపాలని వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బర్నబాస్, సుభాషిణి, భాస్కర్ సుశాంత్, వెంకటేశ్వర్లు. ఖలీల్, బర్డ్స్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన వస్తువులు త్వరితగతిన డిస్పోజ్ చేసేలా చర్యలు చేపట్టండి

జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కలెక్టరేట్ లోని ఖజానా శాఖ స్ట్రాంగ్ రూమ్ లో మూడు సంవత్సరాలకు పైగా భద్ర పరిచిన వస్తువులను త్వరితగతిన డిస్పోజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ లో జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లలో మూడు సంవత్సరాలకు పైగా భద్రపరిచిన వస్తువులు పై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లలో మూడు సంవత్సరాలకు పైగా భద్రపరిచిన వస్తువులను డిస్పోజ్ చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంఎస్ నెం.135 మేరకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సదరు ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో జాయింట్ కలెక్టర్ ఛైర్మన్ గా, డిఆర్ఓ, అదనపు ఎస్పీ, జిల్లా పరిషత్ సీఈఓ, డిపిఓ, డిఈఓ, దేవాదాయ డిప్యూటీ/జాయింట్ కమీషనర్, జిల్లా సెషన్స్ కోర్టు ఏఓ, జిల్లా రిజిస్ట్రార్, జిల్లా ఖజానా అధికారి (కన్వీనర్/మెంబర్) సభ్యులుగా ఉంటారన్నారు. ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్ లో మూడు సంవత్సరాలకు పైబడిన పరీక్షాపత్రాలు, దేవాదాయ శాఖకు చెందిన వస్తువులు, బ్యాలెట్ పేపర్లు, ఖజానా శాఖకు చెందిన చెక్ బుక్ లు తదితర వాటిని భద్రపరచడం జరుగుతుందన్నారు. అందులో మూడు సంవత్సరాలకు పైబడి ఉన్న వాటిని ఎస్టీఓలు జాబితాను సిద్ధం చేయడం జరిగిందని అందులో రెవెన్యూకు సంబంధించి డిఆర్ఓ, ఏసిబి కు సంబంధించి అదనపు ఎస్పీ, ఖజానా శాఖకు సంబంధించి ఉన్న వాటిని ఖజానా శాఖ అధికారి సమన్వయం చేసుకుంటూ వాటిని డిస్పోజ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకుగాను మొదటి సమావేశం ఈరోజు నిర్వహించుకోవడం జరిగిందని, రెండవ సమావేశం జనవరి 10వ తేదిన నిర్వహించుకొని, జనవరి 12వ తేదిలోపు ఉత్తర్వులు మంజూరు చేసి జనవరి 21వ తేదిలోపు సదరు ఉత్తర్వులు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ ను కమిటీ సభ్యులతో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.సమావేశంలో అదనపు ఎస్పీ టి.సర్కార్, డిఆర్ఓ మధుసూదన్ రావు, ట్రెజరీ డిడి రామచంద్రరావు, ఏటిఓ జయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా రిజిస్ట్రార్ సిహెచ్. నాగలింగేశ్వరరావు, ఉపాధి కల్పన అధికారి దీప్తి, డిఈఓ రంగారెడ్డి, ఎస్టిఓ కరుణాకర్, ఎస్టిఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా సౌలభ్యం కోసమే సచివాలయాల వ్యవస్థ

విశాలాంధ్ర-కోసిగి: గ్రామాల్లో పరిపాలనా సౌలభ్యం కోసమే సియం జగన్ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే. వై బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వందగల్లులో ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో సర్పంచ్ కొరవంజమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నూతన గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జీ వి.మురళీ మోహన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే శిలాఫలకంను ఆవిష్కరించి, నూతన సచివాలయం నందు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామంలోని ప్రజానీకం మండల కార్యాలయాల చుట్టూ తిరగకుండా,పాలనా వ్యవస్థే మన గ్రామంలోనే ఉండే విధంగా వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.3వేల పెన్షన్ పంపిణీ చేశారన్నారు.

డిమాండ్లను పరిష్కరించాల్సిందే -అంగన్వాడీలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెల కుంట్లలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఆయాలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు వెంకటలక్ష్మి ,సరస్వతి మాట్లాడుతూ మాసమస్యలు పరిష్కారం చేసేంతవరకు నిరవధిక సమ్మెను ఆపేది లేదని , ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించిన మా ఉద్యమాన్ని ఆపేది లేదని మా డిమాండ్ పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు.

జయహెూ బీసీ బహిరంగ సదస్సులో..

విశాలాంధ్ర - నంద్యాల: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం గుంటూరు మంగళగిరిలో జయహెూ బీసీ బహిరంగ సదస్సు గురువారం జరిగింది. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెనాయుడు, జయహెూ బిసి ఇంచార్జి కొల్లు రవీంద్రతో పాటు పలువురు బిసి నాయకులతో సదస్సు జరిగింది. టిడిపి రాష్ట్రపార్టీ కార్యదర్శిగా, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకునిగా ఏవిఆర్ ప్రసాద్ జయహెూ బీసీ సదస్సులో పాల్గొన్నారు. జయహెూ బీసీ సదస్సు వేదికపై జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు టిడిపి ముఖ్య నాయకులతో కలిసి వేదికపై నాకు అవకాశం కల్పించడం పట్ల టిడిపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ప్రసాద్ తెలిపారు.

క్రైస్తవులపై దాడులు హేయమైన చర్య

విశాలాంధ్ర-బేతంచెర్ల: రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు చేయడం హేయమైన చర్య క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు, మాజీ మంత్రివర్యులు నంద్యాల ఇన్చార్జి ఫరూక్ డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి సూచన మేరకు క్రైస్తవుల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా టీడీపీ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్ కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అందులో భాగంగానే నంద్యాలలో బొమ్మల సత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం (నేడు) నిరసన కార్యక్రమంను క్రైస్తవ సోదరులు విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు పాల్గొంటారన్నారు.నంద్యాల తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మధు,రాంగోపాల్, భూషణం, కానాల అంజిలు పాల్గొన్నారు.

కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని కొండపై వెలిసిన శ్రీ కాలభైరవ ఆలయం నందు స్వామివారికి ప్రత్యేక పూజలను భక్తులు ప్రజలు గురువారం నిర్వహించారు. కాలభైరవ స్వామి జయంతిని పురస్కరించుకొని భక్తులు తరలివచ్చారు. వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, బయపురెడ్డి, నందకిషోర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, తదితరులు స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు పేరం బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం గావించారు.

పోటీపరీక్షల్లో గురు రాఘవేంద్ర ప్రభంజనం

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీగురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు 2023 అకడమిక్ గాను రీజినల్ రూరల్ బ్యాంక్ , ఐబీపీఎస్ బ్యాంకుల నందు 115 ఆఫీసర్స్, 200కు పైగా క్లరికల్ ఉద్యోగాలు సాధించినట్లు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ఛైర్మన్ డా.పి.దస్తగిరి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ ఆవరణలో ఉద్యోగాలను సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి. మౌలాలి రెడ్డి మాట్లాడుతూ మాకున్న ఒకే బ్రాంచ్ నందు దేశంలోనే అధికంగా ఆఫీసర్స్ మరియు క్లరికల్ ఉద్యోగాలను మా విద్యార్థులు సాధించారని తెలిపారు.

అర్హులందరికీ పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-బేతంచెర్ల: పండుగ వాతావరణాన్ని తలపించేలా వైఎస్ఆర్ పింఛన్ల కానుకను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో నడుస్తోందని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. గురువారం స్థానిక షాదిఖానాలో వైఎస్ఆర్ పింఛన్ల కనుక కార్యక్రమం నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి, ఎంపీపీ బుగ్గన భూషణం రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవ్వ,తాతలకు,అక్క చెల్లెమ్మలకు పెన్షన్లను విడుతలు, విడుతలుగా పెంచుతూ ఈ సంవత్సరం 3 వేలు రూపాయలు పెంచి సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు అని తెలిపారు.మండలంలోని కొత్తగా 146 మందికి రూ.3 వేల చొప్పున రూ 4.38 లక్షలు ఇంటి వద్దకే వాలంటర్లల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, ఎంపీడీవో వెంగన్న,సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, సీనియర్ నాయకులు ముర్తుజ వలి, బాబుల్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు దస్తగిరి,నిరంజన్,సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాళికాదేవి సన్నిధిలో...

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాళికాదేవిని గురువారం టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి దర్శించుకొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పెద్దలు విశ్వబ్రాహ్మణ కేశవాచారి, నరసింహాచారి పూలమాలలతో సన్మానించి కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులతో, ఆయురారోగ్య ఐశ్వార్యాలతో మరిన్ని పదవులు పొందాలని కోరారు. విశ్వబ్రాహ్మణులకు అన్ని విధాలా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని రమాకాంతరెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

విశాలాంధ్ర- ఆస్పరి : యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రవేశ పెట్టారని సర్పంచ్ కాసారం తిమ్మక్క తనయుడు ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బీటెక్ బద్రి అన్నారు. గురువారం మండల పరిధిలోనే కైరిప్పుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టీం లకు సంబంధించిన క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. అలాగే టాస్ వేసి క్రికెట్ ఆటను ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు అహ్మద్, బీటెక్ బద్రి లు క్రికెట్ ఆటను కాసేపు ఆడారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో బాగా రాణించాలని అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ యువ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యంతో ప్రతిభకు పట్టం కట్టే విధంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో కైరిప్పల, కారుమంచి పంచాయతీ కార్యదర్శులు రామ్మూర్తి, నబి ఉన్నిసా బేగం, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటరీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధకారత వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రాష్ట్రంలో మహిళా సాధకారత వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యమని వైకాపా రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి లు చౌడేశ్వరి దేవి , లక్ష్మీపేట కాలనీల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా వైసీపీ పాలన సాగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. టిడిపి నేతలు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో మరోమారు మోసం చేసేందుకు మీ ముందుకు వస్తారని, వారి మాటలు నమ్మొద్దన్నారు. వైసీపీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురామ్, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రా రెడ్డి, నాయకులు గజేంద్రరెడ్డి, విజయేంద్ర రెడ్డి, జాము మూకన్న, పూజారి ఈరన్న, నరవ రాజశేఖర్, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, ముక్కరన్న, కోస్గీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ అర్లప్ప, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, బ్రహ్మయ్య, తహశీల్దార్ వీరేంద్ర గౌడ్, ఎంపీడీఓ ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్, పశువైద్యాధికారి దినకర్, ఏఈ లు మల్లయ్య, వేణు గోపాల్, సాయికుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం -అభివృద్ధి సీఎం జగన్ కు రెండు కళ్ళు లాంటివి

విశాలాంధ్ర - హెాళగుంద: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని ఆలూరు తాలూకా వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు .జగనన్న పెన్షన్ పంపిణీ కార్యక్రమం గురువారం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతనలు జరిగింది .ఈ కార్యక్రమంలో వైకాపాలు తాలూకా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం గా పెన్షన్లను 3000 రూపాయలకు పెంచి ఆదుకున్న ఘనుడని కొనియాడారు పెన్షన్ల పెంపు వల్ల పెన్షన్ దారులకు కుటుంబ భద్రత తో పాటు గౌరవం సమాజంలో పెరిగిందని అన్నారు మహిళలకు అమ్మ ఒడి రైతులకు ఆర్బీకే కేంద్రాలు నిర్మించి అభివృద్ధి బాటలో నడిపించాడని కొనియాడారు చంద్రబాబు 14 ఏళ్ల పరిపాలనలో కేవలం వెయ్యి రూపాయలు పింఛన్ ఇచ్చే వారిని రాష్ట్ర మొత్తం మీద కేవలం 36 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేసే వారిని అన్నారు అయితే ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో 66 లక్షల మంది అవ్వ తాతలకు వృద్ధులకు వికలాంగులకు అర్హులైన వారందరికీ మూడు వేల రూపాయలు పెన్షన్ వాలంటీర్ల ద్వారా ఇంటి ముంగిట పంపిణీ చేయడం దేశంలోనే గర్వించదగ్గ విషయమని అన్నారు .కొత్త పింఛన్లను పింఛన్దారులకు తాలూకా వైకాపా ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ సుహాసినిమ్మ గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, మండల సింగల్ విండో అధ్యక్షుడు మల్లికార్జున, ఎంపీటీసీలు మల్లికార్జున ,శివన్న ,సర్పంచ్ మౌలాలి ,వైకాపా సీనియర్ నాయకులు ఈసా, శేషప్ప ,మల్లయ్య ,కుమారస్వామి, కేంచప్ప ,గిరి ,తోక వెంకటేష్ ,అనుమప్ప ప్రజలు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీచేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -గోనెగండ్ల: వైయస్సార్ పింఛన్ పథకం కింద రూ.2,750 నుంచి రూ.3వేల వరకు పెంచిన ఘనత ఒక్క వైస్ జగన్మోహన్ రెడ్డి దక్కింది అని ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద పింఛన్లు కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త మాచాని వెంకటేష్, ఎంపీపీ నసీరుద్దీన్ లు పాల్గొన్నారు.నూతనంగా మంజూరు అయిన ఫించన్ కూడా లబ్దిదారులకు, ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు 3వేల, ఎంతో ఆసరని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 3వేలు పింఛన్ ను పెంచారని అంతే కాకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.అనంతరం ఈసారి ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సీటు బీసీ సామాజికవర్గానికి చెందిన మాచాని వెంకటేష్ ను కేటాయించడంతో కార్యకర్తలను , ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు,ఓటు వేసి అఖండ మెజారిటీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ కే బందేనావాజ్, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూర్, సొసైటీ అధ్యక్షులు తిరుమల్ రెడ్డి,గోవిందు, సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, దొరబాబు, మల్లికార్జున రెడ్డి, కటికే మాబువలి, బగిలి ఉసేన్ నాగల దిన్నె ముహమ్మద్, మరియు గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి చేరడం పట్ల హర్షం

విశాలాంధ్ర - నంద్యాల: వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం పట్ల పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మోహన్ రావ్ మాట్లాడుతూ దివంగత ప్రియతమ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తనయ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి చేరడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద అభాండాలు మోపి తన చీకటి వ్యాపారాలు చేయడానికి మోడీతో చేతులు కలిపి దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని, నిజాలు తెలుసుకున్న షర్మిల దేశంలో అతి పెద్ద లౌకిక వాద ప్రజాస్వామ్య పార్టీలోకి చేరడం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా పార్టీకి దూరంగా ఉన్న నాయకులు, మేధావులు ప్రజాస్వామ్యవాదులందరూ పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, మైనార్టీ నాయకులు ఫరూక్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అవధూత చాపమ్మ దేవి ఆరాధన మహెూత్సవం

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచే వారికి కొంగు బంగారంగా విరజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ అవధూత మహాయోగి చాపమ్మ దేవి ద్వితీయ పుణ్యా ఆరాధన మహెూత్సవం ఈనెల 5న నెట్టేకల్ రోడ్డు లోని మఠంలో జరుగుతున్నట్లు గురువారం మీడియాకు ప్రకటన ద్వారా మఠం నిర్వాహకులు తెలియజేశారు.చాపమ్మ దేవిసాక్షాత్ మహాలక్ష్మి దేవి అవతారంతో భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్ప తరువు నిలుస్తూ కుటుంబాలను కాపాడుతుందని భక్తుల విశ్వాసం. అమ్మవారిని స్మరిస్తూ సద్ది సిద్ధం చేసుకుని అమ్మవారికి సమర్పిస్తే మంచి కలుగుతుందని భక్తుల నమ్మకం. అష్ట కష్టాలతో అలమటిస్తున్న ప్రజలు ఈనెల ఐదున పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకోవాలని మఠం నిర్వాహకులు సూచించారు.

పెనుగొండ బాబయ్య ఉరుసు మహెూత్సవం

విశాలాంధ్ర- వెల్దుర్తి : మండల కేంద్రమైన వెల్దుర్తి సమీపంలోని 15వ వార్డులో వీరన్న గట్టు కొండ క్రింది ప్రాంతంలో వెలసిన పెనుగొండ బాబయ్య (బాబా ఫక్రుద్దీన్) ఉరుసు మహెూత్సవం అశేషభక్త జనుల నడుమ నిర్వాహకులు ఫకృద్దీన్ ఆధ్వర్యంలో గురువారం గంధంతో ప్రారంభమైంది. ఈఉరుసుకు భక్తులు హాజరై ఫాతేహా చేసి పెనుగొండ బాబయ్య ఆశీస్సులు పొందారు. ఈదర్గా ఎంతో మహిమ గలదిగా పేరుంది. దర్గాను నిర్వాహకులు పూలు,విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. కార్యక్రమంలో భాగంగానే తెల్లవారుజామున కొలంబావి వద్ద గల దర్గాహ్ నుంచి గంధంను మేళతాళాలతో పట్టణ పురవీధుల్లో తెల్లటి గుర్రం నృత్యం నడుమ ఊరేగింపు నిర్వహిస్తూ కొండ క్రింది ప్రాంతం వద్ద గల పెద్ద దర్గాహు తీసుకెళ్లారు. ఉరుసులో ఫాతేహాల అనంతరం భక్తులందరికి మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కిస్తీ బండితో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేస్తూ దర్గాకు చేరుకుంటారన్నారు. ఇక్కడకు కుల మతాలకు అతీతంగా వచ్చిన భక్తులు కోరుకున్న కోర్కెలు తీరి మరల దర్గాకు వచ్చిన సంఘటనలు చాలా ఉన్నాయి. అదేవిధంగా నిర్వాహకులు భక్తులందరికి మిఠాయితో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఆరిఫ్, డాక్టర్. అమీర్, అంజుమ్, గురుస్వామి, బషీర్, మధు, మోహన్, హరి, బాబయ్య, భక్తులు పాల్గొన్నారు.

నిరసన దీక్షను జయప్రదం చేయండి : యుటిఎఫ్

విశాలాంధ్ర - ఆస్పరి : ఈనెల 9,10 తేదీల్లో విజయవాడలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన 36 గంటల పోరుబాట నిరసన దీక్షలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సి.బాబు, వి.రంగన్న పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంఆర్సి భవనంలో సీనియర్ నాయకులు కాశయ్య అధ్యక్షతన భోజన విరామ సమయంలో ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్, ఆస్పరి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారిల చేతుల మీదుగా యుటిఎఫ్ 2024 నూతన డైరీ, క్యాలెండరులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి తన సుదీర్ఘ పాదయాత్ర లో ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని, మెరుగైన పిఆర్సి ని ఇస్తామని, సకాలంలో మధ్యంతర భృతి చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను నట్టేట ముంచాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపీలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ

విశాలాంధ్ర - చిప్పగిరి: ఆంధ్ర ప్రదేశ్‌లోనూ జాతీయ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి, ఆలూరు అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు లో ఆలూరు అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కథల సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో లాగా ఆంధ్రప్రదేశ్ లో కూడా విజయం సాధిస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సారాధ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద అబండాలు మోపి చీకటి వ్యాపారం చేసేందుకు భారతీయ జనతా పార్టీతో చేతులు కలిపి ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు అన్నారు. వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అని అన్నారు. వైయస్సార్ ఆశయాలు కొనసాగించి వారిని అభివృద్ధి బాటలో నడిపించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. కార్యక్రమంలో ఆలూరు తాలూకా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంబలబీడు లక్ష్మన్న, చిప్పగిరి మండల అధ్యక్షులు దేగలహాలు మంజునాథ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వినోద్ కుమార్, దేవనకొండ మండల అధ్యక్షులు వెంకప్ప, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు లింగంపల్లి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు హెాలేబీడు ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.